ఆరుట్లలో క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్న ఏసీపీ

క్రీడలతో మానసికోల్లాసం

ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు

మంచాల, నవంబర్ 24: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో జరిగిన ఏపీఎల్ క్రికెట్ క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో వెళ్లాలని సూచించారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో మంచాల సీఐ మధు, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రమేశ్, శ్రీనివాస్, గ్రామస్తులు సురేశ్, చంద్రయ్య, బుగ్గరాములు, శ్రీనివాస్, భాస్కర్, కుమార్, కృష్ణ, సికిందర్‌రెడ్డి, శ్రవణ్, మహేశ్, సూర్యం పాల్గొన్నారు.

మహోత్సవంలో ఉసిరిచెట్టుకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

పెద్దఅంబర్‌పేట : వనభోజన మహోత్సవంలో పాల్గొన్న కాలనీ ప్రతినిధులు

వైభవంగా వనభోజన మహోత్సవం

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 24 : కార్తిక మాసాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ మున్సిపాలిటీలోని ప్రశాంత్ నగర్, సుభాష్‌నగర్‌కాలనీవాసులు కార్తిక వనభోజన మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ వనభోజన మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ పాల్గొని ఉసిరిచెట్టు వద్ద పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట కౌన్సిలర్ ఈశ్వర్‌రాజు, కాలనీవాసులు ఉన్నారు.

పెద్దఅంబర్‌పేటలో..

పెద్దఅంబర్‌పేట : కుంట్లూరు కొలన్‌శివారెడ్డి కాలనీలో ఆదివారం వనభోజన మహోత్సవాన్ని నిర్వహించారు. కొలన్ శివారెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులంతా ఒక్కచోటకు చేరారు. కలిసి భోజనాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సాహంగా ఉల్లాసంగా వనభోజనాలు చేశారు. కాలనీ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో కొలన్ నరేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, బోగ చంద్రయ్య, ఉమ్మడి కేశవరెడ్డి, జోర్క రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలి

నరేశ్‌నాయక్‌ను సన్మానిస్తున్న గిరజన సేవా సంఘం రాష్ట్ర నాయకుడు భూనాథ్‌నాయక్ తదితరులు

కడ్తాల్, నవంబర్ 24: గిరిజనులు ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రాణించాలని గిరిజన సేవా సంఘం రాష్ట్ర నాయకుడు రమావత్ భూనాథ్‌నాయక్ అన్నారు. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన నరేశ్‌నాయక్‌ను, ఆదివారం మండల కేంద్రంలో గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు కార్యక్రమంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భూనాథ్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో రాణించి, ఆర్థికంగా ఎదుగాలని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు హరిచంద్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ శారదపాండూనాయక్, నాయకులు టీకులాల్‌నాయక్, శ్రీనూనాయక్, లక్పతినాయక్, లక్ష్మణ్‌నాయక్, భిక్షపతి, యాదయ్య, రాజేందర్‌గౌడ్, అశోక్ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సుధాకర్‌రెడ్డి

ఆలయ అభివృద్ధికి విరాళం

షాబాద్, నవంబర్ 24: మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ గ్రామంలో పునర్నిర్మాణం చేస్తున్న మల్లికార్జునస్వామి దేవాలయ అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సుధాకర్‌రెడ్డి రూ.75లక్షలు విరాళంగా అందజేశారు. అదే విధంగా దేవాలయ కమిటీ సభ్యుడు దోనూరి గోపాల్ రూ.31లక్షలు, దొనూరి విఠలయ్య రూ.11లక్షలు, మాజీ సర్పంచ్ అనంతరెడ్డి రూ.11లక్షలు, సంగారెడ్డి రూ.11లక్షలు, అశోక్ రూ.9లక్షలు, వెంకట్‌రెడ్డి రూ.6లక్షలు, శేఖర్‌రెడ్డి రూ.6లక్షలు, శంకరయ్య రూ.5లక్షలు, జనార్దన్‌రెడ్డి రూ.5లక్షలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. వీరి వెంట మాజీ సర్పంచులు లక్ష్మయ్య, సులోచనశేఖర్‌రెడ్డి, లింగం, ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, ముత్యాలరెడ్డి, హనుమంతు, అశోక్, గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, శశిధర్‌రెడ్డి, యాదయ్య, వేంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జోగిరెడ్డి ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ట్రాఫిక్ సూచిక బోర్డులను ప్రారంభిస్తున్న ఎస్ఐ నవీన్‌రెడ్డి

షాబాద్, నవంబర్ 24: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని షాబాద్ ఎస్ఐ నవీన్‌రెడ్డి అన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో రహదారిపై ప్రమాదాల నివారణ కోసం శంషాబాద్‌కు చెందిన లిమ్స్ దవాఖాన సహకారంతో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సూచిక బోర్డులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిరోజూ వాహనాల తనిఖీ చేపడుతున్నట్లు తెలిపారు. శంషాబాద్ నుంచి హైతాబాద్ వరకు రహదారిపై ప్రధాన కూడళ్ల వద్ద ప్రమాదాలు జరుగకుండా ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మల్లేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, గ్రామస్తులు లక్ష్మయ్య, శివరాజ్, ఇస్తారయ్య, జంగయ్య, కుమార్, రామకృష్ణ, సాయిలు, సురేశ్, లోహిత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఆనంద్, నరేశ్, శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్, గోవర్ధన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నితీన్‌రెడ్డి, శివకుమార్, శేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన వాల్ పోస్టర్ విడుదల

తుర్కయాంజాల్, నవంబర్ 24 : డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగనున్న మాలల సింహ గర్జన వాల్ పోస్టర్‌ను ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో తుర్కయాంజాల్ మాల సంఘం అధ్యక్షుడు దశరథ ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీలత, మాల సంఘం జిల్లా నాయకులు బాల కిషన్, మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై దృష్టి సారించాలి



ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 24 : యువత క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, మాజీ ఎంపీపీ కృపేశ్ అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడులో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ వైస్ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి కుమారుడి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిసాయి. క్రీడల్లో విజేతలకు ఏసీపీ, మాజీ ఎంపీపీతో కలిసి ప్రతాప్‌రెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ద చెరువులో చేప పిల్లలు విడుదల

పెద్దచెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 24: మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువులో ఆదివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి పూర్ణిమ, మున్సిపల్ చైర్‌పర్సన్‌ప్రవంతి, వైస్‌చైర్మన్ మంగా జగదీశ్‌యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే పొడిగింపు

ఆమనగల్లు, నవంబర్ 24: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వేపై ఏమైనా సమస్యలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో టోల్ ఫ్రీ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ నెల 30లోపు సర్వే డేటా ఎంట్రీ పూర్తి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఆమనగల్లు మండలంలో ఇప్పటివరకు 93శాతం సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు. మిగిలిన 7 శాతం కూడా ఈ 26 లోపు పూర్తి చేయాలని ఎన్యూమనేటర్లు, సూపర్‌వైజర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలి

చేవెళ్లటౌన్, నవంబర్ 24: డిసెంబర్ 11, 12 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్య వర్గ సభ్యుడు జగదీశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సీపీఎం చేవెళ్ల డివిజన్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల డివిజన్‌లో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం పోరాటాలు చేయాలన్నారు. అనంతరం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. చేవెళ్ల డివిజన్ కమిటీ కార్యదర్శిగా దేవేందర్, 8 మందిని డివిజన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, ప్రభుదాస్, అరుణ్‌కుమార్, శ్రీనివాస్, స్వామిగౌడ్ ఉన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు

చేవెళ్ల రూరల్, నవంబర్ 24 : కార్తిక మాసాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం డీఎంఆర్ గార్డెన్‌లో 'తెలంగాణ సామాజిక సమరసత' సంస్థ నేతృత్వంలో పూజారి పవన్ పంతులు ఆధ్వర్యంలో జరిగిన వ్రతాల్లో 132 మంది దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సామాజిక సమరసత కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ.. కులాలకతీతంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించామని తెలిపారు. అనంతరం పిల్లలతో మాతృదేవోభవ, పితృదేవో భవ, ఆచార్య దేవోభవ అని పలికించారు. కార్యక్రమంలో తెలంగాణ సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, జిల్లా కన్వీనర్ దామోదర్ రెడ్డి, సభ్యులు సత్యనారాయణ, శీను, లక్మా రెడ్డి, నందు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నర్సింహులు, నర్సింహారెడ్డి, అచ్చిరెడ్డి, నాగిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, జయరాం రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపాల్, అచ్చిరెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు రవీంద్రాచారి

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 24: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి కోరారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి రావినారాయణరెడ్డి కాలనీలో కౌన్సిల్, కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. సీపీఐ ఆవిర్భవించి వచ్చేనెల 26న వందేండ్లు పూర్తవుతున్నదని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అసమానతలు లేని సమాజ నిర్మాణానికి పరితపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, నాయకులు అజ్మీర్ హరిసింగ్‌నాయక్, కేతరాజు నర్సింహ, వేణుగోపాల్, అరుణ, నవనీత, మధు, నారాయణరెడ్డి, పుల్లయ్య, నారాయణ, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆమనగల్లు, నవంబర్ 24: పట్టణంలో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ఆరో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నేటితో 4200 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 2200 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. 120 మందిని ఐవోల్ ఆపరేషన్‌కు ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం 57 మందికి ఆపరేషన్‌ను పూర్తి చేసినట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, నరేందర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, మల్లయ్య, మల్లేశ్‌నాయక్, రమేశ్‌గౌడ్, కొండల్‌యాదవ్, రమేశ్‌నాయక్, కొండల్‌రెడ్డి, రఘు, శివ, యాదయ్య, శేఖర్, శ్రీపతి, రవియాదవ్, అభినవ్, శ్రీను, మహేశ్, మల్లేశ్‌నాయక్, కల్యాణ్, భాస్కర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కిషన్ రెడ్డి

మాడ్గుల, నవంబర్24: మండలంలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన బండ వెంకటయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఏఎంసీ మాజీ చైర్మన్ బట్టు కిషన్‌రెడ్డి ఆదివారం వెంకటయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

ఆత్మీయ సభను జయప్రదం చేయాలి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 24 : డిసెంబర్ రెండోవారంలో నిర్వహించే మాదిగ జేఏసీ ఆత్మీయ సభకు భారీగా హాజరై జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాదిగల ఆత్మీయ సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మాదిగలు, ఉద్యోగస్తులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ప్రతాప్, పరమేశ్, ప్రవీణ్, కృష్ణ, యాదయ్య, పురుషోత్తం, జంగయ్య, పాండు, భాస్కర్ పాల్గొన్నారు.

రాజ్యాంగానికి లోబడి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

-జిల్లెలగూడ సమతా భవన్‌లో మాల ఉద్యోగ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానం

బడంగ్‌పేట, నవంబర్ 24: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో ఉన్న సమతా భవన్‌లో మాల ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ, భవిష్యత్ కార్యాచరణపై సంఘాల నాయకులు పలు తీర్మానాలు చేశారు. ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అంశాలను పారదర్శకంగా పరిశీలించాలి, ఏది చేసినా రాజ్యాంగానికి లోబడి చేయాలని నిర్ణయించారు. ఎస్సీలలో ఎవరి జనాభా ఎంత ఉందో ప్రభుత్వం ముందే ప్రకటించాలన్నారు. జనగణన చేయవలసిన అవసరం ఉంది. ఎస్సీల ఉపకులల జాబితా చాలా వరకు తెలియడం లేదు, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కులాలు తెలంగాణ రాష్ట్రంలో లేవన్నారు. లేనికులాలకు రిజర్వేషన్లు ఇస్తే ఆ రిజర్వేషన్లు ఎవరికి చెందవన్నారు. విధి విధానాలపై సక్రమంగా అధ్యయనం చేయకుండానే వర్గీకరణ చేయాలన్న అంత ఆతృత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎందుకన్నారు. ఉద్యోగ సంఘాలు నిర్వహించిన సమావేశంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ బేర బాల కిషన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత రిటైర్డ్ ఉద్యోగి, న్యాయవాది జి రాజేశ్వర్ రావు, ఉద్యోగ సంఘాల నాయకులు ఈ పరమేశ్, జె ఆంజనేయులు, వెంకటస్వామి, డి రాములు, ఎ మహేశ్వర్, పి నర్సింహ, మల్లేశ్, మల్లికార్జున్, ఎం విష్ణు మూర్తి, కె శ్రీనివాస్, ఎం రామస్వామి, వి రాములు, వెంకటేశం తదితరులు ఉన్నారు.

మాల ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌంటేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

ట్రాక్టర్ అపహరణ

చేవెళ్ల రూరల్, నవంబర్ 24 : శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామ పంచాయతీ ఆవరణలో ఉంచిన ట్రాక్టర్‌ను దుండగులు ఎత్తుకెళ్లారని గ్రామ కార్యదర్శి ఎల్లయ్య తెలిపారు. కార్యదర్శి తెలిపిన వివరాలు.. ఎప్పటి లాగానే కార్యాలయ ఆవరణలో ట్రాక్టర్ ఉండేదని, శుక్రవారం ఉదయం జీపీకి వెళ్లి చూడగా అక్కడ ఉన్న ట్రాక్టర్ లేకపోవడంతో సిబ్బంది, పారిశుధ్య కార్మికులను అడగగా తమకు తెలియదని చెప్పారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ వీరబాబు గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయాలి

నూతన కమిటీలు ఏర్పాటు

కందుకూరు : ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయాడానికి కృషి చేయాలని మహాజన్ సోషలిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుగాల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగాల్ల ప్రశాంత్ మాదిగ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం వారికి నియామకపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడు తూ.. మాదిగలు సంఘటితంగా ఉండాలన్నారు. అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడిగా గనుగపేట జంగయ్య మాదిగ, ఉపాధ్యక్షుడిగా కృష్ణమాదిగ, ప్రధాన కార్యదర్శిగా అందుగుల క్రిష్ణమాదిగ, కోశాధికారిగా జంగయ్యను ఎన్నుకున్నారు.

ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్‌గా మల్లెపల్లి క్రిష్ణమాదిగ, కో కన్వీనర్‌గా కంచర్ల భాస్కర్‌మాదిగ, వత్తుల రాజు మాదిగ, రాము మాదిగ, భాస్కర్ మాదిగ ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌కు సన్మానం

ఆమనగల్లు, నవంబర్ 24 : ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన శ్రీశైలంను ఆదివారం నవచైతన్యకాలనీలోని మైసమ్మ గుడి ఆవరణలో కాలనీవాసులు, పెద్దలు ఘనంగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు జానయ్య, బాల్‌రాజ్, అశోక్, శ్రీను, బాల్‌రామ్, గిరి, కృష్ణ, వి.గిరి, మహేశ్, మహేశ్, నర్సింహ, ప్రవీణ్, శ్రీకాంత్, జగదీశ్, మహేందర్, బాబు, వెంకటేశ్, శివ, వంశీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 24 : మండల పరిధిలోని పోచారం గ్రామంలో ఆదివారం కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బుగ్గరాములు పాల్గొన్నారు. అలాగే, ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి పోచారం కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరై ఆలయంలో పూజలు చేశారు.

జలమండలి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

ఆర్కేపురం, నవంబర్ 24 : జలమండలి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ (బి-2898) ముందు వరుసలో ఉంటుందని తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు చవ్వ సతీష్ కుమార్ అన్నారు. ఎన్టీఆర్‌నగర్ డివిజన్ -10 జలమండలి ఉద్యోగుల ఆహ్వానం మేరకు తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ఎల్బీనగర్ జలమండలి కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చవ్వ సతీష్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఈ ఆత్మీయ సమావేశంలో డివిజన్ -10 జలమండలి ఉద్యోగులంతా రేపు జరగబోయే జలమండలి ఎన్నికల్లో తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ గుర్తు త్రిశూలం కు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ అల్లి శ్రవణ్ కుమా ర్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రరాజ్, దేవేందర్, ఆనంద్‌రెడ్డి, రాజా, ప్రేమ్ కుమార్, యాదయ్యగుప్తా, సత్యబాబు, లక్ష్మణ్ కుమార్, లక్ష్మణ్ కుమార్‌యాదవ్, శంకర్ ప్రకాష్, తిరుపతి, వినోద్‌గౌడ్, జైశంకర్, విఠల్‌బాబు, సి.రాజు,మహమ్మద్ రఫీక్, నర్సింగ్‌రాజు, శంకర్, సత్యనాయక్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో ఉద్యోగులతో మాట్లాడుతున్న సతీశ్